

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
శుక్రవారం 5 డిసెంబర్ 2025 పేజీలు 8

# వేదిక్ మాథ్స్ పోస్టర్ - వర్క్‌బుక్స్ ఆవిష్కరించిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో జరుగుతున్న "చదువుల పండుగ" కార్యక్రమం కింద, విద్యార్థుల గణాంక సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న వేద గణితం,సూపర్ మాథ్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్–వర్క్‌బుక్స్ ను గురు వారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నా యక్ మాట్లాడుతూ "వేదిక్ మాథ్స్ కార్యక్రమాన్ని మరింత సమగ్రంగా, ఫలితాల దిశగా అమలు చేయాలి. ఇందుకు పాఠశాలల ఉపా ధ్యాయులు కూడా చురుకైన భాగస్వామ్యం చూపించి, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించాలని" ఆమె సూచించారు.కాగా ఈ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలోని ఎంపిక చేసిన 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 4,407 మంది విద్యార్థులకు వేగవంతమైన గణన, లాజి కల్ థింకింగ్, ప్రాథమిక గణిత నైపుణ్యాల పటిష్ఠతపై 90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని వేదిక్ మాథ్స్ ఆధారంగా రూపొం దించిన ఈ పాఠ్యాంశం విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షల పట్ల కూడా అవగాహన కల్పించ డం జరుగుతుంది. జిల్లాలో ఎంపిక చేసిన కోస్గి, మద్దూరు, గుండుమల్, కొత్తపల్లె మండలాల్లో ఈ కార్యక్రమం అమలు చేయ బడుతుందనీ, వేద గణితం ద్వారా త్వరిత గణన నైపు ణ్యాల పెంపు,ప్రతి పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు,లెక్కలపై భయాన్ని తొలగించి విశ్వాసం పెంచడం,ప్రాథమిక గణిత మూలభూతాలను సులభ పద్ధతులతో నేర్పడం, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాల అభివృద్ధి, "చదువుల పండుగ" లో భాగంగా ప్రారంభమైన ఈ వేదిక్ మాథ్స్ ప్రోగ్రాం, నారాయణపేట విద్యార్థుల్లో లెక్కల వేగం, ఖచ్చితత్వం, ఆత్మవిశ్వాసాన్నిపెంపొందించే దిశగా కీలక పాత్ర పోషించ నుందని ఏ ఎం ఓ విద్యాసా గర్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ శ్రీ ప్రణయ్ కుమార్, సరోజినీ స్మార్ట్ లర్నింగ్ ప్రతినిధులు మురహరి దోసల, నిహారిక పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలి

## - మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎన్నికల్లో కీలకం

**సూర్య, వనపర్తి ప్రతినిధి :**




ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో గురువారం మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణకు ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడమే కీలకమని, అలాకాకుండా పిఓలు ఏపీఓల విధుల్లో జోక్యం చేసుకోరాదని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతుందా లేదా పరిశీలన చేయడం మైక్రో అబ్జర్వర్ల ప్రధాన బాధ్యత అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే అబ్జర్వర్లకు తెలియజేయాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై ఉంటుందన్నారు.మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలు ఉల్లంఘనలు జరిగిన ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. పోలింగ్ విధానాన్ని నిశితంగా పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మట్‌లోనే నివేదిక సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఉదయం 6:00 కల్లా మైక్రో అబ్జర్వర్లు నిర్దేశించిన పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మైక్రో అబ్జర్వర్లు తాము ఫిల్ చేయాల్సిన చెక్ లిస్ట్ ను చాలా జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ పరిధిలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉంటే అన్ని చెక్ లిస్ట్ లు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేశారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్ తరఫున కళ్ళు చెవుల లాగా పనిచేయాలని సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని పరిశీలకులు తెలియజేశారు.సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్, ట్రైనర్ శ్రీనివాసులు, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగు బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు చేసిన





## - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో నవంబర్ 30 నుండి డిసెంబర్ నాలుగు వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వేద పండితులు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రంగాచారి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం నాడు ఉదయం నిర్వహించిన హనుమాన్ గాయత్రి మహా యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గవ్యంతర పూజలు. మన్య సూక్తం లతో ఆంజనేయ స్వామికి అష్టోత్తర శతకలచే 108 కలశములచే శ్రీ హనుమాన్ గాయత్రి హెూమం మహా యజ్ఞం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో 41 రోజులు దీక్ష చేపట్టిన హనుమాన్ స్వాములు మాల విరమణ చేశారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి హనుమాన్ దీక్ష స్వాములు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి మల్లేష్ ఆలయ కార్యనిర్మాణ అధికారి రంగాచారి. ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 డిసెంబర్2025

## ఐజ శ్రీ శ్రీ శ్రీ కట్ట కింద తిమ్మప్ప స్వామి ఆలయం లో దాసంగాలుతో భక్తుల కోలాహలం.



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు మల్దకల్ తిమ్మప్ప స్వామి రథోత్సవం సందర్భంగా, అయిజ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు కట్ట కింద తిమ్మప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో భారీ ఎత్తున భక్తులు దాసంగాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయం ప్రసిద్ధి చెందింది. భక్తులు ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, తమ కోరికలు భగవంతుని దగ్గర నివేదిస్తూ, కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది. నడిగడ్డ ప్రాంతంలో తిమ్మప్ప స్వామి జాతర చాలా ప్రసిద్ధి ప్రఖ్యాతి గాంచినది.

## వైభవంగా స్వామివారి కల్యాణం.



**ఐజ సూర్య న్యూస్ :** అలంపూర్ తాలూకా ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి స్వామివారి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం, చూడముచ్చటగా అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహిస్తూ, నిరంతర స్వామి వారికి భక్తితో కైంకర్యాలు నిర్వహిస్తుంటారు. భక్తులు అష్టైశ్వర్యాలు తో పాటు తమ ఆరోగ్యం ఎప్పటికప్పుడు కుదుటపడాలని, ఇక్కడ స్వామివారిని కొ లుస్తుంటారు. ధన్వాంతరి వెంకటేశ్వర స్వామి గా ప్రసిద్ధిగాంచిన ఆలయం. నిరంతర భక్తుల పూజా కార్యక్రమాలతో దే దీపమానంగా వెలుగొందుతూ ఉంటుంది.

## శ్రీ తిమ్మప్ప స్వామి ని దర్శించుకున్న రిటైర్డ్ డీపీఅర్ఓ



**మల్దకల్ సూర్య న్యూస్:** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం కామారెడ్డి రిటైర్ డీపీఅర్ఓ శాంతి కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి శాలువాతో సన్మానం చేశారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి ని దర్శించుకున్న ఎస్పీ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈఓ సత్య చంద్రారెడ్డి, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయం లో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి చరిత్ర, బ్రహ్మోత్సవాలు గురించి వివరించారు. అనంతరం ఎస్పీని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మొగులయ్య, సి ఐ శ్రీను, ఎస్సై నందికర్, పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో నరసింహ అవధూత మఠంలో వైభవంగా దత్త త్రేయ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామిడోలా రోహణం దత్తజయంతి గురువారం దత్తజయంతి వేడుకలు మఠం కమిటి సభ్యులు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు సుప్రభా తసేవా పాదపుజ మహా అభిషేకం అలంకరణ మహిళ జోల పాట లతో డోలరోహణం నైవేద్యం మహా మంగళ హారతి సర్వదర్శనం అనం తరం భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈకార్యక్ర మంలో మఠం కమిటి సభ్య లు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## కాలుష్యకారకమైన పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయమని కోరుతూ పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు పోరాట కమిటీకి అభినందనలు



**రాజోలి సూర్య న్యూస్ :** అఖిలపక్ష కమిటీ ఫ్యాక్టరీచుట్టు పక్కలో ఉన్న 14 గ్రామాల ప్రజలు పోరాటం చేసి ఈ విజయము సాధించుకున్నారు మొదటి నుండి ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు కోసం అఖిలపక్ష కమిటీ పోరాడి ప్రజలకి మద్దతునిచ్చింది ఫ్యాక్టరీ దగ్గర బయట పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది పోరాట ప్రజలకు ప్రజల నుంచి మేధావుల నుంచి సంఘాల నుంచి మద్దతు కూడగట్టడానికి కృషి చేసింది జిల్లా అధికారుల ముందు ఈ సమస్యను పరిష్కరించమని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన చేసింది అనేకసార్లు జిల్లా కలెక్టర్ కు మంత్రులకు ప్రజాప్రతినిధులకు ప్రజల తరపున మెమొరాండాలు ఇచ్చి విజ్ఞప్తి చేసింది ప్రభుత్వము ఫ్యాక్టరీ యాజమాన్యం మొండికేసి బలవంతంగా దౌర్జన్యంగా హింసాత్మకంగా మార్చడానికి చేసిన ప్రయత్నాలను ఎండగట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు మద్దతుగా నిలబడింది 14 గ్రామాల ప్రజలు ముఖ్యంగా పెద్ద ధన్వాడ ప్రజలు వీరోచితంగా పోరాడి పోలీసుల మద్దతుతో ప్రభుత్వ పెద్దల వత్తాసుతో చేసిన కుటిల పన్నాగాలను తిప్పికొట్టింది పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న మహనీయుల మాటను అక్షర సత్యం చేస్తూ ప్రజలు వెనుతిరుగని మడమతిప్పని పోరాటాలు చేసి యాజమాన్యం ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీని రద్దు చేసుకునేటట్టు పోరాడిన ప్రజలకు ఆయా గ్రామాల పెద్దలకు ముఖ్యంగా పోరాట కమిటీ కి అండదండలుగా నిలిచిన మేధావులకు పత్రిక సోదరులకు మీడియా మిత్రులకు సోషల్ మీడియా ప్రజలకు మద్దతిచ్చిన ప్రజా సంఘాలకు ప్రజాప్రతినిధులకు సకల ఉద్యమకారులకు అఖిలపక్ష కమిటీ అభినందనలు తెలియజేస్తున్నది. ఎప్పటికైనా ప్రజలు పోరాడితే గెలుపు సాధిస్తారని నిరూపించిన విజయమిది ఈ విజయాన్ని ప్రజలకు ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట 14 గ్రామాల ప్రజలకు అంకితమిస్తూ ఫ్యాక్టరీ పూర్తిగా రద్దు చేసుకునేదాకా ఇదేవిధంగా ఉండాలని కోరుకుంటున్నాము.

## బిజ్వార్‌లో వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**- పౌర్ణమి సందర్భంగా భక్తుల అశేష జన సందోహం**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన, వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్ఠించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు, గురువారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు నరసింహ చారి జోషి, రవికుమార్ జోషి, నాగరాజ్ చారి జోషి, వేణుగోపాల చారి జోషిలచే స్వామివారికి వేకువజామున అభిషేకం, పుష్పాలంకరణ, తమలపాకుల సేవ, వస్త్రాలంకరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి, మహా మంగళహారతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా, ఆంజనేయ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అడుగుల భజన, చెక్కభజన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణమంతా అంజన్న నామస్మరణతో మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తదనంతరం, గ్రామ భక్తులు బురుజు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేష్ గౌడ్, దొరోల్ల కృష్ణయ్య, గుడిసె రాజప్ప, రామచంద్రయ్య గౌడ్, బి.సుధాకర్ రెడ్డి, కుక్కలి వెంకటప్ప, పోలీస్ హన్మీ రెడ్డి, నిమ్మకాయల హనుమంతు, అశోక్ రెడ్డితో పాటు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# హామీలు అమలు చేయలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- వర్గపోరుతో మూడు ముక్కలాటగా మారిన వనపర్తి కాంగ్రెస్**

**- పెద్దగూడెం గ్రామంలో బిజెపిలోకి చేరికలు**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులెత్తేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ,స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తంలు ఎద్దేవా చేశారు.వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో మండల ఉపాధ్యక్షులు కొత్ర రాజేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి తోకల తిరుమలయ్య తన అనుచరులతో కలిసి బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ,స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డిల సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బీజేపీ పట్ల ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని,ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్..హామీలు అమలు చేయలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. జిల్లాలో అధికార కాంగ్రెస్ కు బిజెపి పార్టీ ప్రత్యామ్నాయమని అన్నారు.కాంగ్రెస్ వర్గపోరుతో మూడు ముక్కలాటగా తయారైందని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి పార్టీ నాయకులు ముందుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించుకుందాం

**- సభకు సమావేశాలకు అనుమతి తీసుకోవాలి**

**- ఓటర్లకు మద్యం, డబ్బు పంపిణీ పై ప్రత్యేక నిఘా**

**- తహసిల్దారు కె ఎల్లన్న**



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** స్వేచ్ఛాయుత ఎన్నికలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలని తహసీల్దారు ఎల్లన్న కోరారు. గురువారం మండల తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిబంధనలను ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఎక్కడ కూడా అల్లర్లు జరగకుండా అన్ని శాఖల అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని ఆయన కోరారు. ఎక్కడైనా గొడవలు జరుగుతే పోలీస్ యాక్ట్ 1861, సెక్షన్ 30, 30ఎ కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు .డిసెంబర్1 నుంచి 31 వరకు ఈ యాక్ట్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు చేయరాదని, అనుమతులు లేకుండా ర్యాలీలు, అర్ధరాత్రి సమావేశాలు నిర్వహించరాదని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాలలో మతపరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత విమర్శలు చేయరాదని ఆయన సూచించారు. పోలీస్, ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం, డబ్బు పంపిణీపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. మద్యం సేవించి అల్లలు సృష్టిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. అక్రమంగా మద్యం, డబ్బు పంపిణీ పై ఎన్నికల నియమావళి ఉల్లంఘన పై 100 కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ఏఎస్ఐ వెంకటస్వామి, ఆర్ఐలు తిరుపతయ్య, అమేర్ అహ్మద్, ఎక్సైజ్ కానిస్టేబుల్ బాలస్వామి లు ఉన్నారు.

## సేవాభావం కలవారు రోశయ్య



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** సేవా భావం గలవారు రోశయ్య అని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి ప్రఖ్యాత రాజకీయ వేత్త రోశయ్య గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ..సేవాభావం నిష్టత సరళతకు ప్రతీక ప్రజాసేవనే, తన జీవిత మని మార్చుకున్న మహనీయుడు రోశయ్యగా పేర్కొన్నారు .ఆయన విలువలు తరతరాలకు ప్రేరణ నిలుస్తాయని తెలిపారు .ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తి



**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలలో నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత నామినేషన్ల పరిశీలన కూడా పూర్తి అయినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద తెలిపారు. 13 గ్రామ సర్పంచులకు గాను 76 అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. వార్డులు మండల మొత్తం 118 ఉండగా 289 మంది పోటీ పడుతున్నట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 6 శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.

## గద్వాల రాజవంశీయురాలు డాక్టర్ సుహాసిని రెడ్డి మృతి



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల కృష్ణారెడ్డి బంగ్లా కు చెందిన రాజవంశీయులు డాక్టర్ సుహాసిని రెడ్డి (85) గురువారం తెల్లవారుజామున నిద్రలోనే పరమపదించిందని వారి కుమారుడు లక్ష్మీ చెన్నకేశవరెడ్డి తెలిపారు. రాజ వంశీయురాలిగా గద్వాల ప్రజల్లో కలిసి మెలిసి ఉండటానికి సుహాసిని రెడ్డి కృషి చేశారు. ఒక సమయంలో తెలుగు దేశం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా విశేషమైన గుర్తింపు పొందారు. రెండు సార్లు పార్టీ పరిశీలనలో ముందువరసలో నిలిచినప్పటికీ అదృష్టం మాత్రం అనుకూలించలేదు మృదుభాషి, సౌమ్యురాలిగా పేరుగాంచిన ఆమె సమకాలిక రాజకీయాలలోని జిమ్మిక్కులను, ఎత్తుకు పై ఎత్తులను పసిగట్టడంలో కాస్త వెనుక బడిపోయారు. ఫలితం తానెంతో ఆశించిన రాజకీయ జీవితాన్ని అందుకోలేకపోయారు. వైద్యురాలిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత పదవిలో సేవలందించి, పదవీవిరమణ పొందిన అనంతరం, ఆమె తెలుగు దేశం పార్టీలో చేరి ఆ పార్టీ మానవ వనరుల విభాగంలో అత్యంత కీలక బాధ్యతలను నిర్వర్తించారు. స్థానిక ప్రజల మధ్య "కిష్టా రెడ్డి బంగ్లా" అంటేనే తన పేరు గుర్తుకు వచ్చేలా చేసుకున్న సుహాసిని రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం (05 డిసెంబర్ 2025) మధ్యాహ్నం 2 గంటలకు మహాప్రస్థానం, జూబ్లీ హిల్స్‌లో నిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ సుహాసిని రెడ్డి మరణించడం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలిలిఎంపీడీవో



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఎన్నికలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని ఆత్మకూరు ఎంపీడీవో శ్రీపాద సూచించారు. దీనికోసం ఉద్యోగి ఫారం 14,ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్,ఓటర్ ఐడి ఎంప్లాయి ఐడి పై జిరాక్స్ కాపీ లను జత చేసి,వారు పనిచేసే మండలం ఎంపీడీవో ఆఫీసులో ఇవ్వాలని సూచించారు. చివరి తేదీ నేడు శుక్రవారం అని పేర్కొన్నారు. ఎన్నికలకు రెండు రోజుల ముందుగా అనగా 12వ తేదీ రోజు ఓటు ఉన్న మండలాల ఎంపీడీవో ఆఫీసులో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని సూచించారు. ఫారం 17పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకంతో తీసుకొని రావాలని సూచించారు.కేవలం గ్రామీణ ప్రాంతంలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు మాత్రమే ఈ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు.

## పాఠశాలకు 1.5 లక్షల విరాళం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు"శ్రీ రామానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రమేష్ చారి గురువారం రూ.1,50,000లను విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ చారి మాట్లాడుతూ యన్మన్ గండ్ల విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ మిషనరీని విరాళంగా ఇస్తామని,విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ నాగ్యా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు శివ దర్శన్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా.. సీఎం ఫోటో మార్చరా...?

- నిద్రమత్తు వీడని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ
- గత కొన్ని రోజుల నుంచి బయో కెమిస్ట్రీ పరీక్షలకు తీవ్ర అంతరాయం
- రూ.లక్షల ప్రజాధనం వెచ్చించిన జనరేటర్ నిరుపయోగం
- దయాగ్నొస్టిక్ కేంద్రంపై అధికారుల పర్యవేక్షణ కరువు
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిద్రమత్తు వీడటం లేదని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు.గురువారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వెనక వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉన్న తెలంగాణ దయాగ్నొస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్ ను జెఎసి నాయకులతో కలిసి సందర్శించారు.టీ హబ్ లో నెలకొన్న సమస్యలపై రాచాల విలేకరులతో మాట్లాడుతూ....వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టి హబ్ పై పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా...నేటికీ ఇంకా కెసిఆర్, హరీష్ రావులతో కూడిన ఫ్లెక్సీనే టీ హబ్ ముందు పెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంటే అధికారులకు లెక్క లేదా? లేక వివక్ష చూపుతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.టీ హబ్ వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వాన్ని ప్రజల్లో బద్నాం చేయాలని టీ హబ్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కుమ్మక్కై చేస్తున్న కుట్రలా అనిపిస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.హబ్ లో ఎంతో అధునాతన బయో కెమిస్ట్రీ యంత్రం చెడిపోతే నెలలు గడుస్తున్నా కూడా మరమ్మత్తులు చేయించడం లేదని, ఫలితంగా ప్రజలు, రోగులు వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు వైద్యుల వల్ల టీ హబ్ నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.రూ. 17 లక్షల ప్రజాధనం వెచ్చించి ఏర్పాటు చేసిన జనరేటర్ కూడా నిరుపయోగంగా మారిందని, ప్రస్తుతం సిటీ స్కానింగ్ ఎక్సరేలు తీయాలంటే ఉన్న జనరేటర్ సామర్థ్యం సరిపోవడం లేదన్నారు.కరెంటు పోతే టీ హబ్ లో సేవలు నిలిచిపోయే దుస్థితి నెలకొందని, తక్షణమే ఈ హబ్ లోని బయో కెమిస్ట్రీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి, టీహబ్ కు అవసరమైన సామర్థ్యం కలిగిన జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే



సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టరును కోరారు.స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఉన్న నియోజకవర్గంలోనే ఈ విధంగా వివక్ష చూపడం అధికారుల విధుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రమేష్ గౌడ్, నరేందర్ సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి. - ఎంపీడీవో



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఎన్నికల విధులు బాధ్యతయుతంగా నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడివో శ్రీపాద అన్నారు. గురువారం పట్టణంలోని బాలుర ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల యందు ఎన్నికల విధులు నిర్వహించే వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో పాల్గొనేవారు బ్యాలెట్ ఓటర్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షకులు భాస్కర్, రాఘవేంద్ర, కృష్ణయ్య, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కు ఒకరోజు ముందుగానే వారికి కేటాయించిన మండలానికి చేరుకోవాలని సూచించారు మీకు కేటాయించిన ప్రొసీడింగ్ ,అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులను, వివరాలు అడిగి తెలుసుకుని వారిని కలవాలని సూచించారు .పోలింగ్ మెటీరియల్ సేకరించాలని ,బ్యాలెట్ పేపర్లు సర్పంచ్ పింకు రంగులో, వార్డు సభ్యులకు తెలుపు రంగులో వ్యాలెట్ పేపర్లు ఉంటాయని తెలిపారు. అలాగే బ్యాలెట్ పేపర్ కు నెంబర్లను సరిచూసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి ,మండల రెవెన్యూ అధికారి షేక్ చాంద్ పాషా ,ఎన్నికల కు కేటాయించిన సిబ్బంది పాల్గొన్నారు.

## బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**- సీఎం రేవంత్ రెడ్డి అనిచిత వ్యాఖ్యలకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో బిజెపి నిరసన**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవతలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి అనిచిత వ్యాఖ్యలకు నిరసనగా వనపర్తి పట్టణంలో రాజీవ్ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి నారాయణ మాట్లాడుతూ హిందువుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మతిస్మతి లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఎంఐఎం చేతుల్లో ఓటు బ్యాంకు కోసం లాలూచీపడి తెలంగాణలో రజాకార్ల పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.గతంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు హిందూమతంపైన విషం చిమ్మి అడ్రస్ లేకుండా పోయారని...వాళ్లకు పట్టిన గతే మీక్కూడా పడుతుందని హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ మెంటం పల్లి పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి బాలనగర్ సూరి, కాటమోని కృష్ణ గౌడ్, జిల్లా కోశాధికారి కుమారస్వామి, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాములు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం ఒకటి అవుతున్న ప్రత్యర్థులు



**చిన్నంబావి సూర్య న్యూస్:** గ్రామ అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో ఒకటైన ప్రత్యర్థి పార్టీలైన బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు.చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ బలపరచిన బిజెపి పార్టీ అభ్యంతరాలు బొందిలి కమలా సింగ్ ఈ రోజు బెక్కెం గ్రామ పంచాయతీలో గల శివాలయంలో పూజ చేసుకొని అక్కడి నుంచి గ్రామంలోని అన్ని దేవాలయాలను దర్శించుకొని గ్రాంపంచాయితీలో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బొందిలి కమాలసింగ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మరియు సమస్యల తీర్చటంలో ముందుంటానని జిల్లాలోనే బెక్కెం ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాననే నమ్మకం ప్రజల్లో ఉందని ఆ విధంగానే సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశామని దీనికి సహకరించిన టిఆర్ఎస్ పార్టీ లీడర్లకు కార్యకర్తలకు అదేవిధంగా మా పార్టీ అయినా బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధారాసింగ్, బిఆరెస్ పార్టీ నాయకులు ఈదన్న యాదవ్, బిచ్చన్న, కాంతయ్య,కిరణ్ కుమార్, ఇరు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 డిసెంబర్2025

## విధులు బహిష్కరించిన మార్కెట్ సిబ్బంది..

### తమ సమస్యలు పరిష్కరించాలని ఏ డియం గారికి వినతి పత్రం..



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని అవుట్ స్పోర్ట్స్. డేటా ఎంట్రీ ఆపరేటర్లు తమ సమస్యలను పరిష్కరించాలని విధులను బహిష్కరించి ధర్నా చేపడుతున్నట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్ అధ్యక్షులు రవి సంపత్ కుమార్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ప్రతాపు రాజశేఖర్ సుదర్శన్ సుమారు 70 మంది సిబ్బంది ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉమ్మడి జిల్లా మార్కెట్ యార్డ్ పరిధిలోని ఏడియం బాలమణి అధికారికి తమ సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఉన్నతాధికారులు ప్రభుత్వం తమకు 8 నెలల నుంచి జీతాలు రాకపోవడంతో కుటుంబాలు గడపడం కష్టంగా మారిందని వారి ఆవేదన వ్యక్తపరిచారు. విధుల నిర్వహణలో రాత్రి పగలు కష్టపడి పనిచేసిన తమకు నెల నెల జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. నిధుల నిర్వహణలో ప్రాణాల సైతం ఫణంగా పెట్టి బాధ్యతలు చేపట్టిన ఉద్యోగ భద్రత లేకపోవడం. బీమా తదితర వంటి సౌకర్యాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని లేనిపక్షంలో సమస్యలు పరిష్కరించే వరకు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది ఔట్సోర్ సిబ్బంది సుమారు 70 మంది ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్రవైద్య శిబిరం...



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు.గురువారం నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరానికి మండల పరిధిలోని 33 మందికి కంటి పరీక్షిలు నిర్వహించగా వారిలో 28 మందికి కంటిశుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.వీరికి ఉచిత ఆపరేషన్లు కొరకు పాలమూరు లోని రాంరెడ్డి కంటి హాస్పిటల్ కు తరలించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కోస్గి అధ్యక్షులు మహేందర్ గౌడ్ మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచంద్రాయాదవ్, బెజ్జు వెంకట్ రాములు,మాజీ లయన్ సభ్యులు వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం



**కృష్ణ సూర్య న్యూస్ :** గ్రామ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ అన్నారు. మండలంలోని గురజాల్ గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ నుంచి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నర్సింగమ్మ గురువారం కృష్ణ క్లస్టర్ లోని పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ యువ నాయకులు హాజరయ్యారు. రెండు సంవత్సరాల కాలంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలనతో గ్రామాల్లో పాలన పడకేసిందే తప్ప ఏ మూలాన అభివృద్ధి చెందిన దాఖలు లేవన్నారు. గ్రామ పజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలుపించుకొని మన గ్రామ అభివృద్ధి చెసుకుందామన్ని పేర్కొన్నారు. స్థానికలో కాంగ్రెస్ పార్టీ కి ఓటుతో బుద్ధి చెప్పాలని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాని భూ స్థాపితం చేసి బీఆర్ఎస్ జెండా ను ఎగరెసి, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అంగరంగ వైభవంగా గున్ముక్ల కడపరాయ స్వామి జాతర



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం గున్ముక్ల గుట్టపై వెలసిన స్వయంభూ శ్రీశ్రీశ్రీ కడపరాయ స్వామి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు కిష్టాపూర్ నుంచి ఉద్దాల ఊరేగింపు గా బయలుదేరి గున్ముక్ల గుట్టపైకి చేరుకున్నాయి.చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, మహారాష్ట్ర,బొంబాయి, కర్ణాటక, హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు దాసంగలు చేసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.తెల్లవారు జామున స్వామి వారి రథోత్సవం చాలా వైభవంగా జరుగుతుంది. ఈ కార్యక్రమాలు గ్రామస్తుల సహాయ సహకారాలు మరియు భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం దేవాలయం ముదుపువ్వుల ఆరుకాయలుగా అభివృద్ధి జరుగుతుందని పూజారి నాగార్జున తెలిపారు.

## మల్దకల్ తిమ్మప్ప స్వామి జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**మల్దకల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదిశిల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మల్దకల్ (పూర్వంలో మొదల్కల్గా పిలువబడేది)లో జరగనున్న శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) జాతర సందర్భంలో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని అంచనా నేపథ్యంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా జాతర స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అయోమయం లేకుండా భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా పటిష్టమైన బందోబస్తు అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పార్కింగ్ ఏర్పాటు విషయంలో అయిజ వైపు నుంచి వచ్చే వాహనాలకు కేజీవీబీ పాఠశాల పక్కన, గద్వాల్ వైపు నుంచి వచ్చే వాహనాలకు పీఎచ్సీ సెంటర్ వద్ద, ఎలుకూరు వైపు నుండి వచ్చే వాహనాలకు ట్రినిటీ స్కూల్ వద్ద, మద్దెలబండ నుంచి వచ్చే వాహనాలకు మల్లకల్ ఎంట్రెన్స్ వద్ద ౦ మొత్తం నాలుగు దిశల్లో నాలుగు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. దేవాలయానికి వెళ్లే మార్గాలు, క్యూ లైన్ బారికేడ్లు, ఎంట్రీ%-%ఎగ్జిట్ ద్వారాలు, ప్రముఖుల ప్రవేశ మార్గాలు వంటి అంశాల్లో సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరమైన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు. ఐదు రోజుల పాటు రెండు షిఫ్టులుగా భారీ బందోబస్తు మోహరించిన నేపథ్యంలో ప్రతి పోలీసు సిబ్బంది తాము కేటాయించిన ప్రదేశాల్లో పూర్తిగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే రథోత్సవం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఆకతాయిలను అణచివేసేందుకు షీ టీమ్లను మఫ్టీలో ఫుట్ పెట్రోలింగ్లో ఉంచాలని, అలాగే పిక్ ప్యాకెటర్లు వంటి నేరస్తుల పట్ల సీసీఎస్ టీమ్లు కూడా మఫ్టీలో అలర్ట్గా మోహరించాల్సిందిగా సూచించారు. భక్తులకు తాగునీరు, దారి చూపే సూచికలు, అత్యవసర సేవలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. "ప్రతి భక్తుడు ప్రశాంతంగా, భద్రతతో స్వామి వారిని దర్శించుకోవడానికి సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టమైన బందోబస్తు అమలు చేస్తున్నాము" అని తెలిపారు. అనంతరం స్వామి వారిని జిల్లా ఎస్పీ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీను, శాంతినగర్ సీఐ టాటా బాబు, మల్దకల్ ఎస్సై నందికర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసులకు ప్రత్యేక శిక్షణ: లిలిడీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్..



**కోస్గి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా పరిధిలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తించే పోలీసులకు కోస్గి లోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు.గురువారం నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ నల్లపు లింగయ్య,డి సి ఆర్ బి డీఎస్పీ మహేష్ లు మార్గదర్శకులుగా పోలీసులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలు, ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మరియు ప్రవర్తనా నియమావళి పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, రాజకీయ పార్టీలతో పక్షపాతం లేని విధంగా, చట్టపరంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, అక్రమంగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లకు బెదిరింపులు లాంటి సంఘటనలు గమనిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లకు పూర్తి రక్షణ, భద్రత సహకారం అందిస్తూ శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఏవైనా రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు లోనుకాకుండా, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి అని స్పష్టం చేశారు. ఓటు ప్రదేశాల్లో 163 బిఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్, డ్రై డే, ప్రత్యేక నిబంధనలు, మహిళా భద్రత వంటి అంశాలపై వివరించారు. సీసీ కెమెరాలు ద్వారా నిఘా ఉంచాలని, ఎలాంటి గొడవలు జరిగే ఆస్కారం ఉన్న గొడవలు జరుగుతున్న వెంటనే పై అధికారులకు నివేదించాలని సూచించారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే కేసులు నమోదు చేయాలని పోలింగ్ స్టేషన్ల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ప్రచార నిషేధం, గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని తెలిపారు. ఓటర్లపై ఒత్తిడి, ప్రలోభాలకు అవకాశమివ్వకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఎటువంటి వివాదాలు తలెత్తినా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోస్గి సిఐ సైదులు, ఎస్సై లు విజయ్ కుమార్, బాలరాజు, సర్కిల్ పరిధిలోని పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డిఎన్ఏ లోనే హిందూ వ్యతిరేకత

### రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన విహెచ్ పి నేత పగుడాకుల బాలస్వామి



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** కాంగ్రెస్ రక్తంలోనే హిందూ వ్యతిరేకత దాగి ఉన్నదని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసము కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెప్పు కోసము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యం కల్పిస్తూహిందూ దేవి దేవతలను దూషించడం ముఖ్యమంత్రికి తగదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలను, ఆరాధన పద్ధతులను అవమానించే విధంగా మాట్లాడటం రేవంత్ కు తగదన్నారు. హిందువుల అభిప్రాయాలను, పూజా విధానాలను ఎగతాళి చేసే వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని గురువారం బాలస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఎన్నికలలో "ముస్లిం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే ముస్లిం " అని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి .. నేడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకు హిందూ దేవి దేవతలను దూషించడం తీవ్ర నేరమని పేర్కొన్నారు. సెక్యులరిజం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, హిందువులను దూషించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమా ..? అని ఆయన ప్రశ్నించారు. చెట్టును, పుట్టను , మట్టిని, పామును, కుక్కను , ఎలుకను, బల్లిని కూడా పూజించే ఆరాధ్య భావం హిందువులలో ఉన్నదని ఆయన వివరించారు. ప్రకృతిని ఆరాధిస్తూ.. గాలి, నీరు ,నిప్పు పంచభూతాలను కూడా పూజించే గొప్ప సంస్కృతి హిందువులదని బాలస్వామి తెలియజేశారు. హిందుత్వం ఔన్నత్యాన్ని గుర్తించి మసులుకోవాలని సూచించారు. హిందుత్వం గొప్పతనాన్ని అవమానించే విధంగా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందని , దానిని హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తోందని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం భారత రాజ్యాంగ విలువలను కూడా విస్మరించడం దుర్మార్గమైన చర్య అని బాలస్వామి తీవ్రంగా ఆక్షేపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి హిందూ సమాజాన్ని పదేపదే దూషించడం ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ డిఎన్ఏ అంతా కూడా హిందూ వ్యతిరేకతతో కూడుకున్నదనే విషయాన్ని రేవంత్ రెడ్డి మరోసారి రుజువు చేశారని బాలస్వామి ఆరోపించారు. మరోసారి హిందూ విధానాలను, హిందూ ఆరాధన పద్ధతులను అవమానించే రీతిలో మాట్లాడితే బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. భేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీ పడమటి అంజన్న ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామన్న



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ పడమటి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా గురువారం ఉదయం శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ ఈవో కవిత ఆలయ ధర్మకర్త ప్రాణేష్ ఆచారి పూజారులు రాఘవేంద్ర చారి అరవింద చారి మాజీ ఈవో రాఘవేందర్ వారిని ఘనంగా సన్మానించి ఆలయం లోపలికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్నా హనుమంతు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుట్ల శంకర్ నరసింహారెడ్డి శివారెడ్డి ఈశ్వర్ యాదవ్ సాగర్ వన్నెకారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని మున్ననూర్ గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం పుష్పలత వనపర్తి లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థిని గెలిపించాలని మూడవసారి మున్నూరు గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించాలని కోరారు పుష్పలతోపాటు మద్దిలేటి బాలయ్య పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్ తిరుపతయ్య యాదవ్ మాజీ సర్పంచ్ శేఖర్ ఆనంద్ చంద్రశేఖ ర్ యాదగిరి దేవర్ల నరసింహ నాగన్న యాదవ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వరి కొనుగోలు ఏపిఎం



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని ఆరు వరి కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్య ద్వారా కొనుగోలు జరుగుతున్నట్లు ఏపీఎం పారిజాత తెలిపారు. పిన్నంచర్ల, మూలమల్ల, జూరాల ,గుంటిపల్లి, మేడేపల్లి, గ్రామాలలో వరి కొనుగోలు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. గురువారం నాటికి 48,950 క్వింటాళ్ల వరి కొనుగోలు చేసినట్లు 751 రైతులతో కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు. ఇదివరకు రైతులకు 519 మందికి డబ్బులు జమ అయినట్లు ఆమె తెలిపారు. అలాగే బోనస్ కూడా వస్తున్నట్లు తెలిపారు. క్వింటాలకు ఏ గ్రేడ్ సన్న రకానికి 2,389 బి గ్రేడ్ దొడ్డు రకానికి 2,369 రూపాయలు ప్రభుత్వం ధర చెల్లిస్తుందని తెలిపారు. సన్న రకానికి సీమ శాతం 14 శాతం ఉండాలని ఆమె తెలిపారు. రైతులు భూమి పాసు బుక్కు,ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, మరియు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని సూచించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి గురువారం ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని మామిడి మాడ గ్రామంలోని పలువురి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ప్రమాదవశా త్తు గాయపడిన బుచ్చన్నను ఆయన పరామర్శించారు.అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన జాన్మీయా కుటుంబాన్ని,అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన భారతి కుటుంబాన్ని సైతం ఎమ్మెల్యే. మేఘా రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు,సాయి చరణ్ రెడ్డి,లింగం,నరసింహారెడ్డి, దానయ్య పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి భక్తులకు ప్రసాదం పంపిణీ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జాతరకు వస్తున్న భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించచారు. మండల విద్యాధికారి పి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది మరియు ఐఆర్పిలు, పిల్లలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆ పిల్లల భవిష్యత్తు బాగు చేయడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఆర్పి లలిత పాల్గొన్నారు.

# వసూళ్ల పర్వం..?

- పౌరసరఫరాలశాఖలో డాటా ఆపరేటర్ మిల్లర్ నుంచి డబ్బులు వసూలు
- వసూలుపై ఓ మిల్లర్ డీఎంకు పిర్యాదు.. బయటకు వచ్చిన బాగోతం
- తవ్వినా కొద్దీ బయటకు వస్తున్న అక్రమాలు
- కార్యాలయంలో పని కావాలంటే డబ్బులు చెల్లించాల్సిందే...?
- కింది స్థాయి సిబ్బంది నుంచి అధికారులకు భారీ నజరానాలు
- డబ్బుల వసూలుపై ఆగ్రహిస్తున్న కొంత మంది మిల్లర్లు

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో రైస్‌మిల్లర్స్ పని కావాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే...లేదంటే పని పెండింగ్ పెడుతున్నట్లు తెలుస్తోంది.....మాముళ్లకు అలవాటు పడిన అధికారులు అక్రమార్కులను వదిలేస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారా..? ఈ వ్యవహారం వల్ల నీతి, నిజాయితీగా మిల్లులు నడుపుతున్న యజమానులు ఇబ్బందులకు లోనవుతున్నారా..అధికారులకు ముడుపులు చెల్లించలేక మానసిక వ్యథను అనుభవిస్తున్నారా..? అంటే అవుననే సమాధానమే పలువురు మిల్లర్ల నుంచి వస్తున్నది. అధికారులకు ముడుపులు చెల్లించకపోతే సీఎంఆర్ క్యాలిటి బాగులేదంటూ కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో పని చేసే ఓ ఆపరేటర్ బెదిరింపులు చేసి డబ్బులు వసూలు చేసినట్లు ఓ మిల్లర్ బుధవారం డీఎంకు పిర్యాదు చేయడంతో అసలు విషయం బయటకు వస్తున్నది.తాజాగా బయటకు వచ్చిన ముడుపుల వ్యవహారం మిల్లర్లలో హాట్‌టాపిక్‌గా మారింది.

**చక్రం తిప్పుతున్న ఓ ఆపరేటర్ :** జిల్లా పౌరసరఫరాల సంస్థ శాఖలో పని చేసే ఓ ఆపరేటర్ మిలర్స్ ను బెదిరిస్తూ చక్రం తిప్పుతున్నాడు. మిలర్స్ నుంచి డబ్బులు వసూలు చేస్తూ అధికారులకు మామూళ్లు ముట్టజెప్పడం వల్లే అధికారులు కొంత మంది అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మిల్లర్ల నుంచి బయటకు వస్తున్న సమాచారం ప్రకారం.. లక్షల్లో ముడుపులు తీసుకుంటున్న అధికారులు.. అవి చాలవన్నట్టు మిల్లర్ల అవసరాలను ఆసరాగా చేసుకొని భారీగా వసూళ్లకు పాల్పడినట్టు తెలుస్తున్నది.ప్రధానంగా ఒక్క ఏసికే బియ్యం అప్పగించేందుకు రూ. 5వేల చొప్పున వసూలు చేసిన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ వ్యవహారంలో కార్యాలయంలో పనిచేసే ఓ ఆపరేటర్ తో పాటు మరో ముగ్గురు కీలక పాత్ర వహించగా.. దీనికి ఓ అధికారి కనుసన్నల్లో నడుస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.ఏడాదికి రూ. కోట్లలో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కార్యాలయంలో పని కావాలంటే మిల్లర్ ముందుగా ముడుపులు ఇవ్వాల్సిందే. అవి వచ్చినట్టు ధ్రువీకరించుకున్న తర్వాతే పని జరుగుతుందని ఓ మిల్లర్ వాపోయాడు.నిబంధనల ప్రకారం బియ్యం పెట్టినా ముడుపులు ఎందుకివ్వాలని కొందరు మిలర్స్ ప్రశ్నిస్తే.. ఇవ్వకపోతే మిల్లు బంద్ చేసుకోవాలని ఓ ఆపరేటర్ చెప్పాడని తన ఆవేదనను వ్యక్తం చేశాడు. బియ్యం పెట్టినా వసూలు చేసిన డబ్బుల్లో సదరు నలుగురు కింది స్థాయి సిబ్బంది ఎవరికీ ముట్టజెప్పారో? తెలియాల్సి ఉందని పలువురు మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సైతం ప్రశ్నించేందుకు పలువురు సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది.

**ఓ మిల్లర్ పిర్యాదు :** జిల్లా పౌరసరఫరాల శాఖలో పని చేసే ఓ ఆపరేటర్ బియ్యం పెట్టినా బెదిరింపులకు గురిచేస్తున్నాడని ఓ మిల్లర్ ఆ శాఖ డీఎంకు పిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.సెప్టెంబర్ 29,2024 నుంచి మార్చి 28, 2025 వరకు కార్యాలయ ఆపరేటర్ బెదిరింపులకు గురి చేసి రూ. 55వేలు వసూలు చేసినట్లు మిల్లర్ వాపోయాడు. బియ్యం అప్పగించిన, కార్యాలయంలో పని కావాలన్నా డబ్బులు వారికి ముట్టజెప్పాల్సిందే? లేదంటే పనులు జరగకుండా అధికారులు పెండింగ్ పెడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై పౌరసరఫరాల డీఎం.జగన్మోహన్ కు వివరణ కోరగా.. ఆపరేటర్ అప్పుడు సివిల్ సప్లయ్ శాఖలో ఉన్నాడని, దీని గురించి ఇప్పుడే నా దృష్టికి వచ్చింది.. విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం.

# జన సముద్రం గా మల్దకల్ తిమ్మప్ప జాతర

- అన్ని వాహనాలు మల్దకల్ తిమ్మప్ప జాతర వైపే...
- దర్శనం కోసం బారులు తీరిన భక్తులు
- ఆలయం వద్ద కిక్కిరిసిన క్యూ లైన్లు...









**మల్దకల్ సూర్య న్యూస్:** బండెనుక బండి, బస్సు ఎనక బస్సు, కారు వెనక కారు... అన్ని మల్దకల్ జాతర బాట వైపే... జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవానికి తిలకించడానికి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. గురువారం ఉదయం నుంచే మల్దకల్ మండలం వైపు వాహనాల రాక మొదలైంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గాక కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వివిధ వాహనాల్లో రథోత్సవాన్ని తిలకించడానికి తరలివస్తుండడంతో మల్దకల్ చుట్టూ పక్కల పరిసరాలన్నీ భక్తులు నిండిపోయాయి. దీంతో గ్రామానికి ఒక కిలోమీటర్ల దూరం వరకు భక్తులు నిండిపోయారు. స్థానిక పోలీసులు గ్రామం బయటనే ఉండి, వాహనాలు రథోత్సవ ప్రాంగణంలోకి వెళ్లకుండా కట్టుదిట్టం చేసి ట్రాఫిక్ ని కంట్రోల్ చేస్తున్నారు. రథోత్సవ కార్యక్రమానికి సుమారు లక్ష మంది దాకా భక్తులు హాజరు కావచ్చని అంచనాతో ఆలయ ఈవో సత్య చంద్ర రెడ్డి తెలిపారు.

# ఓటమి భయంతో ఎమ్మెల్యే కక్ష సాధింపు రాజకీయాలు

### - బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



**గోపాలపేట సూర్య :** స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓటమి భయంతో ఎమ్మెల్యే మెగా రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాడని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గోపాలపేట మండల కేంద్రంలో జనరల్ స్థానం ఉన్న సర్పంచ్ అభ్యర్థిగాఎస్సీ మహిళ అభ్యర్థిగా కర్రోళ్ల స్వప్న పోటీ చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ స్వప్న కు వస్తున్న ఆదరణ తట్టుకోలేక ఆమె భర్త విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తున్న భాస్కర్ ను కుంటి సాకులు చూపుతూ ఉద్యోగం నుండి సస్పెన్స్ చేయడమే కాకుండా ఎన్నికలు పూర్తి అయ్యేవరకు హైదరాబాదు నుండి వెళ్ళవద్దని నిబంధనలు పెట్టించడం ఎమ్మెల్యే చర్యలకు పరాకాష్ట అని విమర్శించారు గోపాలపేట మండలంలో ఇప్పటికే రెండు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎమ్మెల్యే జీర్ణించుకోలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు నిజంగా ఎమ్మెల్యే సమర్థుడు అయితే తన సొంత గ్రామంలో ఏకగ్రీవం ఎందుకు చేసుకోలేకపోయాడని ఆయన ప్రశ్నించారు అభివృద్ధి అభిమానంతో గెలవాలి కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే అంతే దీటుగా సమాధానం చెబుదామని హెచ్చరించారు ఎన్ని ఆటంకాలు సృష్టించిన జనరల్ స్థానంలో దళిత మహిళను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని గోపాల్పేట ప్రజలను కోరారు సర్పంచ్ అభ్యర్థి స్వప్న మాట్లాడుతూ మాపై ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని నా భర్త పై పెట్టిన సస్పెన్స్ ఎత్తివేయాలని కోరారు పెబ్బేరు మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ వైస్ చైర్మన్ కర్రె స్వామి పెద్దింటి వెంకటేష్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ విజయకుమార్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయకులు చంద్రశేఖర్ ఎండి మతిన్ రాజేష్ గౌడు ఎద్దుల గోపాల్ శివ గంధం పరంజ్యోతి బాలచంద్రయ్య ప్రేమనాథ్ రెడ్డి ఇమ్రాన్ మంద రాము నందిమల్ల సుబ్బు అనపాటి రాము తదితరులున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 డిసెంబర్2025

# 'టీఆర్పీ' అభ్యర్థుల విజయం ఖాయం

**- బీసీల కోసం పుట్టిందే రాజ్యాధికార పార్టీ**

**- రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**మదనాపురం సూర్య:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలంగాణ రాజాధికార పార్టీ విజయమే ఖాయమని పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. హైదరాబాదులోని క్యూ న్యూస్ కార్యాలయంలో పార్టీ నాయకులు దాసరి సంతోష్,గుజ్జుల రవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణలో రాజ్యాధికార పార్టీ పుట్టుకనే ఒక చరిత్ర అని,బీసీల కోసం పుట్టిందే రాజ్యాధికార పార్టీ అని తెలిపారు. బీసీల మీద ఇకనుంచి ఈగ వాలిన ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. బీసీల్లో భారీగా చైతన్యం వచ్చిందన్నారు. 2028లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ జెండాను ఎగురవేయాలని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జోరుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ నామినేషన్లు

**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలో రెండవ రోజు గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జోరుగా కొనసాగింది. రెండవ రోజు 19 సర్పంచ్ దరఖాస్తులు అందగా 72 వార్డు సభ్యుల దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో నారాయణ తెలియజేశారు. పూర్తి వివరాలలోకి వెళ్ళగా జానంపేట నుంచి సర్పంచ్ అభ్యర్థులు:4 వార్డ్ మెంబర్:8, నాగసానిపల్లి సర్పంచ్ అభ్యర్థులు: 1 వార్డు మెంబర్: 2, కంబల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థులుగా 4 దరఖాస్తులు అందగా వార్డ్ మెంబర్లు: 17, నాగరాల సర్పంచ్ దరఖాస్తులు ఎటువంటి అందకపోగా వార్డు మెంబర్లుగా 10 దరఖాస్తులు అందాయని శ్రీరంగాపురం మండలంలో సర్పంచులకు 3 దరఖాస్తులు రాగా వార్డ్ మెంబర్లు:14 తాటిపాముల గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా: 4 పోటీ చేయగా వార్డు మెంబర్:12, వెంకటాపూర్ నుంచి సర్పంచ్ దరఖాస్తులు:3 వార్డు మెంబర్:9 దరఖాస్తులు అండగా షేర్ పల్లి గ్రామం నుంచి ఎలాంటి దరఖాస్తులు నమోదు చేయలేదని ఎంపీడీవో నారాయణ తెలియజేశారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు




**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో గురువారం ఎం.వి.రామన్ పాఠశాల చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వనపర్తి ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ వారి తో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పట్టణ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## ఐజ దండోరా ప్రసాద్ మాదిగ 11వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎంఆర్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ఐజ ప్రసాద్ మాదిగ 11వ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు ఐజ ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రసాద్ మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ అమరులైన ఉద్యమకారుల ఆశయాలను, ఆలోచన విధానాన్ని సమాజానికి అందివ్వాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో ఈ దేశంలో సామాజిక ఉద్యమాలు, కుల ఉద్యమాలు, దండోరా ఉద్యమాలు ప్రజలను చైతన్యవంతం చేశాయన్నారు. ముఖ్యంగా, ఈ నడిగడ్డ ప్రాంతంలో కీర్తిశేషులు ప్రసాద్ మాదిగ ప్రతి ఉద్యమంలోనూ తన వంతు కీలక పాత్ర పోషించారని, అనేక సామాజిక ఉద్యమాలు, కుల ఉద్యమాలు, ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జోగులాంబ గద్వాల జిల్లా ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు పులికల్ ప్రభాకర్, కిస్టఫర్, మిట్టదొడ్డి ఇమ్మానియేల్, బలిగేర ముఖ్యరన్న, డాక్టర్ రాజు, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, భీమ్ ఆర్మీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ప్రకాష్, మీడియా మిత్రులు నరసింహులు, శేఖర్ బాబు, బీఎస్పీ సీనియర్ నాయకులు రాజరత్నం, ఉప్పల దేవన్న, శాస్త్రి, రాజు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని మూడోరోజు నిరసన

**- కొత్త టెండర్ల ద్వారా జీతాలు పెంచాలి**

**- జీవో నెంబర్ 60 ప్రకారం హాస్పిటల్ కార్మికులకువేతనాలు ఇవ్వాలి**



**గద్వాల సూర్య న్యూస్ :** ప్రభుత్వ హాస్పిటల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికుల సంఖ్య పెంచి ఉన్నటువంటి కార్మికులకు పని భారం తగ్గించాలని, జిఓ 60 ప్రకారం జీతాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కొత్త టెండర్లు పిలచి శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ (ఐహెచ్ఎఫ్ఎంఎస్) పద్ధతిలో ఎక్కువ మందిని నియమించి, నియమించిన కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు నెలకు 26,000 ఇవ్వాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని అధిక పని భారం తగ్గించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేస్తూ మూడో రోజు (గురువారం) హాస్పిటల్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మూడేళ్ల కాల పరిమితి దాటినందున వెంటనే పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక సంవత్సరాల నుంచి తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తక్కువ సంఖ్యలో కార్మికులు ఉండటం తో ఉన్న కార్మికులకు పని భారం పెరిగిందని సరైన వేతనాలు కూడా ఇవ్వటం లేదని జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటైనా సిబ్బంది కార్మికులు కొరత ఉందని దానికి అనుసంధానంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో జిల్లా హాస్పిటల్ కొనసాగుతున్న నేటికీ కార్మికుల సమస్యలు స్థితిగతులు మారలేదని ఎలైన్ సంస్థ కాంట్రాక్టర్ అందుబాటులో లేక సూపర్వైజర్ల వేధింపులతోటి తీవ్రమైన ఇబ్బందులకు కార్మికులు గురవుతున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. హాస్పిటల్ ల్లో 320 బెడ్లకు గాను 60 మందిలోపే శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ వర్కర్లు ఉండడం దారుణమైన విషయమని పేర్కొన్నారు మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరామారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జి రంగన్న విమర్శలు చేశారు. హాస్పిటల్ లో పని చేస్తున్నటువంటి వర్కర్లకి ఎలాంటి స్వేచ్ఛ లేకుండా అదనపు పని భారం పెంచి వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని ఆరోపించారు అందుకనే వెంటనే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి వర్కర్ల సంఖ్యను పెంచాలని మూడు సంవత్సరాల కాల పరిమితి దాటినందున పాత కాంట్రాక్టును రద్దు చేసి కొత్త టెండర్లను పిలవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5వ తేదీన తలపెట్టిన చలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని కార్మికులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగన్న, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వెంకటస్వామి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకట్రామారెడ్డి,ప్రధాన కార్యదర్శి పర్శ, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు అంజి,కన్నా వెంకటేశ్వరి చిట్టెమ్మ జయమ్మ లక్ష్మి%డ% శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ వర్కర్లు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

**- మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్.**




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా ?లేదా ? అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆమె హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాల్సిందే

**- రేవంత్ రెడ్డి మాటలకు జవాబు ఇవ్వాల్సిందే**

**- కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండు**



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** మొన్న తెలంగాణలో నిన్న ఢిల్లీలో హిందువుల గురించి హిందూ దేవతల గురించి అవాకులు చవాకులు పేల్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి రావాలంటే 11 ,14 ,17 తేదీలలో తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో హిందువులందరూ ఏకమై కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా కర్రూ కాల్చి వాత పెట్టాల్సిన ఆగత్యం ఎంతైనా ఉందిఎందుకంటే ఒకరోజు ముందే మక్తల్ లోని పడమటి అనుమప్పను ముఖ్య ఆశీర్వాదం తీసుకున్న రేవంత్ రెడ్డి మరి ఎక్కడ బహిరంగ సభలో ఖాళీ సీట్లు కనపడినందుక తెలియదు ఎంఐఎం నాయకులకు ఊడిగం చేయాల్సిందిగా తెలియదు స్థానిక ఎన్నికలలో కూడా ముస్లిం ఓటు బ్యాంకు ను తమ వైపు తిప్పుకోవాలని ఏకైక ఉద్దేశంతో ఖాన్ గ్రేస్ అధ్యక్షుడైన రాహుల్ గాంధీ అడుగులకు మడుగులెత్తి కాంగ్రెస్లో తన సీటును పదిలము చేసుకోవడానికి దేశంలో మెజార్టీ మతస్తులైన హిందువులపై హిందూ దేవతలపై అవాకులు చవాకులు మాట్లాడి ఆనాటి భయంకర హిందువైన కేసీఆర్ కన్న ఎక్కువ తప్పులు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు మత్తు నెత్తికెక్కిన కారణంగా హిందువులపై మరోసారి ఇలాంటి మాటలు ఆడుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా హిందువులు మేల్కొని ఓటు బ్యాంకు ను క్రియేట్ చేసి కాంగ్రెస్ ను కుప్ప కూల్చవలసిన అవసరం ఎంతైనా ఉంది అలా చేయలేకపోతే వీరి పిచ్చి ముస్లిం సంతోషీకరణ విధానం మరింత పైకి ఎగబాకి మనలను ఇంకా పాతాళంలోకి తొక్కే ప్రమాదం ఎంతైనా ఉంది. కాబట్టి రేపు 3 దశలలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో రేవంత్ రెడ్డి మాటలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ను ఓడించి పల్లెల్లో బిజెపి కార్యకర్తలను సర్పంచులుగా ఉపసర్పంచులుగా ఎన్నుకొని నారాయణపేట జిల్లాలో బిజెపి జెండాను ఎగరవేసి హిందుత్వాన్ని కాపాడావలసిందిగా పిలుపునిస్తున్నాము. ఇలా చేయకపోతే మనము మన హిందువుల గతి గంగమ్మ పాలు అవుతుందని హెచ్చరిస్తూ జూబ్లీహిల్స్ లో చేసిన పొరపాటులు పల్లెల్లో చేయరాదన్నారు.

## లాన్ టెన్నిస్ కోర్టును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్





**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం ఆధునిక సదుపాయాలతో నిర్మించిన కొత్త లాన్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎస్పీ డాక్టర్ వినీత్ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు,పోలీస్ సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువగా ఉండే నేపథ్యంలో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ లాన్ టెన్నిస్ కోర్టు వంటి సౌకర్యాలు పోలీసులు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులకు, యువతకు కూడా ఎంతో మేలు చేకూరుస్తాయని తెలిపారు. సమగ్ర ఆరోగ్యం కోసం క్రీడలు భాగస్వామ్యం కావడం ఎంతో ప్రోత్సాహకరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం లక్ష్యంగా పరేడ్ గ్రౌండ్‌లో పలు ఆధునిక సౌకర్యాలు అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా లాన్ టెన్నిస్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఫోర్స్ ఆరోగ్యకరమైన, ఉద్వేగరహిత వాతావరణంలో పని చేస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని చెప్పారు. ఎస్పీ గారు పోలీసులు మాత్రమే కాకుండా యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులవ్వాలని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, టీమ్‌వర్క్, సానుకూల ఆలోచనా ధోరణి పెంపొందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పీ లు నల్లపు లింగయ్య , మహేష్,సీఐలు శివ శంకర్,రాజేందర్ రెడ్డి , సైదులు, ఆర్ ఐ నరసింహ, ఎస్సైల వెంకటేశ్వర్లు, కోర్టు క్యూరెటర్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు, అమ్రేష్, పాటు అన్ని శాఖల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు కోర్టును సందర్శించి టెన్నిస్ ఆడుతూ సిబ్బందికి ప్రోత్సాహం కల్పించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా పారదర్శంగా చూడాలి తాసిల్దార్ నరేందర్



**ధరూర్ సూర్యా న్యూస్ :** మండలంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ జరుగుతున్నందువల్ల గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా పారదర్శంగా నిర్వహించాలి. ఎన్నికలు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ ప్రతి ఓటరు భయపడకుండా స్వేచ్ఛగా ఓటు వేసి వాతావరణం కల్పించడం ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఉప్పేర్, కోతుల గిద్ద, రేవులపల్లి,గ్రామాలలో ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు తాసిల్దార్ నరేందర్ ముందర హాజరు పరిచారు. ఆ వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ వ్యక్తుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని భావిస్తూ ముందస్తు చర్యలలో భాగంగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు.

## రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన పేట విద్యార్థులు

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన రెజ్లింగ్ క్రీడా అండర్ 14 బాల బాలికల విభాగంలో నారాయణపేట జిల్లా పేరును మారుమ్రోగించారు. ఉమ్మడి జిల్లా నుండి పదిమంది బాలికలు పదిమంది బాలురు పాల్గొన్నారు, అందులో పది మంది అమ్మాయిలలో ఐదుగురు అమ్మాయిలు నారాయణపేట జిల్లాకు చెందినవారు గోల్డ్ మెడల్స్ సాధించారు, నారాయణపేట జిల్లా కీర్తి పతాకాన్ని ఎగరవే శారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఇద్దరు అమ్మాయిలు సిల్వర్ మెడల్స్ ను సాధించారు. బాలుర విభాగంలో ఒక్కరు సిల్వర్ మెడల్, ముగ్గురు బ్రౌన్ మెడల్ సాధించడం జరిగింది. క్రీడాకారుల వెంబడి యు రవికుమార్ ఫిసికల్ డైరెక్టర్ రెజ్లింగ్ అసోసియేషన్సెక్రెటరీ, రామకృష్ణారెడ్డి ఫిజికల్ డైరెక్టర్, ఫర్విన్ బేగం ఫిల్కల్ డైరెక్టర్ ,కోచ్ శ్రీనివాసులు క్రీడాకారులను గెలిపించుకొని రావడం జరిగింది.పథకాలను సాధించుకుని వచ్చినందుకు నారాయణపేట జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ జి శ్రీనివాస్ రెడ్డి క్రీడాకారులను కోచ్ మేనేజర్లను అభినందించారు. నారాయణపేట జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కున్సి బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఎం.సురేష్ గురువారం కున్సి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా 10 వ వార్డులో మెంబర్ కోసం పలువురు నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్ల లో గ్రామస్థాయిలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించారని,కాంగ్రెసోలకు స్థానికలో ఓట్లడుగే అర్హత లేదన్ని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. తమను మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉన్నత అధికారుల నిరంతర పర్యవేక్షణ : జిల్లా సమన్వయ అధికారిని శోభారాణి



**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వీరాపురం లో ఉన్నా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలను జిల్లా సమన్వయ అధికారిని శోభారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల యొక్క ఉపాధ్యాయుల హాజరు వివరాలు, పరిసరాల పరిశుభ్రత, భోజనశాల మరియు మెస్ కు సంబంధించిన వివరాలను ప్రిన్సిపాల్ రాజు ను అడిగి తెలుసుకొని అలాగే కొన్ని తగిన సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా పదవతరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు పరీక్షల మరియు వారి యొక్క భవిష్యత్తు గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే తరగతుల నిర్వహణ మరియు విద్యార్థుల వసతి గదులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల/కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు, రామ్మూర్తి, కల్యాణి, సోషల్ మీడియా ఇంచార్జి ప్రేమ్ కుమార్ పర్యవేక్షణ అధికారినీలు శ్వేత, సునీత. బాలు,పాఠశాల ఉపాధ్యాయులు శశిధర్, శ్రీనివాసులు, తేజ, కృష్ణ, శ్రీకాంత్, వినయ్, నాగరాజు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ,బాలింత,వృద్ధ ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు మిహాయించాలి



**నారాయణపేట జిల్లా టౌన్ సూర్య న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నుండి గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, ఉద్యోగ విరమణ 6 నెల లోపు ఉద్యో గులను,దీర్ఘాకాల వ్యాధుల తో బాధ పడుతున్న వారి ని ఎన్నికల విధుల నుండి మినహాయించలని పి ఆర్టి యు నాయకులు జిల్లా పంచాయితీ అధికారిని కలిసి విన్నవించారు. అదేవిధంగా ఎన్నికలు సజావుగా జరుగుటకు తమ సంఘం పూర్తిగా సహకరించగలమని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, నారాయణ పేట మండ లం అధ్యక్షులు ఎం. రఘు వీర్, సి. రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులు గీత పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్యానాయక్,రమేష్ చారి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి నామినేషన్



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామపంచాయతీ లో బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పిట్టల చంద్రశేఖర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చెస్తన్నని ప్రజలందరూ తమను ఆదరించి ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దిక్షీత్, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, నాయకులు రుద్రప్ప సౌకారి,బాబు గౌడ్, మహదేవ్, సుగురప్ప, మల్లిఖార్జున్ ,నల్లే సాయిబన్న,శరణగౌడ్,సాబు గౌడ్,బాబు గౌడ్,శివప్ప, జనార్దన్ గౌడ్,సిద్దు,సోము, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబం ధించిన సామాగ్రి పంపిణీని కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. జిల్లా కేంద్రా నికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ బీఈడీ కళాశా లలో ఏర్పాటు చేసిన ఎన్ని కల సామాగ్రి పంపిణీ కేంద్రా న్ని కలెక్టర్ సందర్శించారు. జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూర్ మండలాలలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర సామాగ్రి అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ల ఎన్నిక కోసం, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ముద్రించిన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా రెండు, మూడో విడత ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్స్ లను ఆమె పరిశీలించి, ఇంకా ఏమైనా అవసరమైతే తెప్పించు కోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డిపిఓ సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మద్దూరు, గుండుమల్ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## శబరికి పాదయాత్ర చేస్తున్న స్వామికి ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పల్లెర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్,హనుమంతు గత రెండు సంవత్సరాల నుండి శబరిమల యాత్రకు పాదయాత్రగా వెళుతున్న సందర్భంగా గురువారం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య ఆయన నివాసంలో ఘనంగా శాలువా కపి సన్మానం చేశారు. పల్లెర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్ రెండు సంవత్సరాలు, హనుమంతు ఐదు సంవత్స రాలుగా శబరి యాత్రకు పాదయాత్ర వెళు తున్నారు. సికింద్రాబాద్ లోని గణేష్ ఆలయం నుండి శబరి వరకు దాదాపు 1350 కిలోమీటర్ల దూరం వీరు నడుచుకుంటూ వెళ్లడంతో వీరిని అయ్యప్ప కరుణ కటాక్ష ఉండాలని మనసారా కోరారు. అయ్యప్ప ఆశీర్వాదంతో ప్రతి సంవత్స రం వీరి పాదయాత్ర ఇలాగే కొనసాగాలని ఆయన కోరారు. 26 అక్టోబర్ నాడు ప్రారంభించిన ఈ పాదయాత్ర 29 నవంబర్ నాడు ముగించి శబరిమల లోని అయ్యప్ప దర్శనం చేసుకుని డిసెంబర్ 1న తమ ప్రాంతానికి చేరుకు న్నట్లు వారు తెలిపారు. ఈ పాదయాత్రలో దాదాపు 550 మందికి పైగా ఈ పాదయా త్రలు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరా బాద్ కు చెందిన నవీన్ గురు స్వామి వీరికి భోజన సౌకర్యం కల్పించినట్టు ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా నుండి చంద్రయ్య గౌడ్ హనుమంతు గత ఐదు సంవ త్సరాల నుండి ఈ పాదయా త్ర కొనసాగించ డంతో వీరిని వారు అభినందించారు. ఈ పాదయాత్రలో ఆర్ ఎల్ నాయక్, రింకు, రవి, దయానంద రెడ్డి, రవికుమార్ యాదవ్, సుధాకర్,రామకృష్ణ లతోపా టు తదితరులు ఉన్నారు.

## రైతు రత్న అవార్డు అందుకున్న గురుప్రసాద్



**కృష్ణ సూర్య న్యూస్ :** వ్యవసాయ రంగంలో విశేషంగా రాణించిన సందర్భంగా ఏసియన్ పీజీపీఆర్ సొసైటీ ఫర్ సస్టైయినబుల్ అగ్రికల్చర్, తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన కాన్హా శాంతి వనంలో మహా కిసాన్ మోళా 2025 లో భాగంగా ఉత్తమ రైతు (సాక్షి రిపోర్టర్) గురుప్రసాద్ కు వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి చేతుల మీదుగా రైతు రత్న అవార్డు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు గురుప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో రాణించిన వారిని ప్రోత్సహిస్తున్నట్లే రైతులు కూడా గుర్తించి వారికి అవార్డు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు,రైతులు, నాయకులు గురుప్రసాద్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ రైతు రత్న అవార్డు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామ పార్టీ నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో ఉన్నా పలు సమస్యల గురించి చర్చించారు. గ్రామపంచాయతీ ఎన్నికల గురించి కూడా చర్చించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గ్రామంలో ఏ సమస్యలున్న తీర్చిదిద్దే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రం నాయుడు, తిరుపతయ్య, ఎల్ల స్వామి, పరశురాం,రాజు యాదవ్, రాముడు, గోవిందు, విష్ణు, బాలబ్రహ్మం, శేఖర్ ,భరత్, వీరబ్రహ్మం ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవి విరమణ తప్పదు



**గోపాలపేట సూర్య :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల విద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు మండల పరిధిలోని ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న కటకం నరేంద్ర చారి పదవి విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల దే కీలక పాత్ర అని విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని కొనియాడారు ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమి మానిటరింగ్ ఆఫీసర్ గణేష్ కుమార్ వీపనగండ్ల ఎంఈఓ నరసింహ జిహెచ్ఎంలు రంగస్వామి పాలెం భాస్కర్ రిటైర్డ్ జిహెచ్ఎం వెంకటశెట్టి హెచ్ఎం వేనాచారి ఉపాధ్యాయులు మధుసూదన్ రావు శ్రీనివాసులు నాగరాజు కృష్ణ దర్శన్ కుమార్ రాజ వర్ధన్ రాధా లక్ష్మి లతీఫ్ బుచ్చిరెడ్డి అరుణ లో ఉన్నారు.

## అదుపు తప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్..



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** అదుపు తప్పి ట్రాక్టర్ ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన గురువారం కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు....కల్వకుర్తి పట్టణ సమీపంలోని కైలాసం గుట్ట వద్ద నుండి ట్రాక్టర్ రాయి లోడ్ తో నాగర్ కర్నూల్ వెళుతుంది. మార్గ మధ్యలో రఘుపతి పేట రహదారిలో గల మూలమలుపు వద్ద ఓ ఇంటిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. జేసిబి సహాయంతో ఇంటిలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్ ను బయటకి తీసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ భీమేష్ మద్యం మత్తులో అతివేగంతో వెళ్లడంతోనే ట్రాక్టర్ అదుపుతప్పి ఇంటిలోకి దూసుకెళ్లిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రెండవ ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు.

# ఎస్వీఎస్ ఆసుపత్రిలో గుండె వైద్య చికిత్సలు

**- ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె ఆపరేషన్**

**- ఉమ్మడి జిల్లా ప్రజలందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**- ఎస్వీఎస్ హాస్పిటల్ ఎమ్. డీ డాక్టర్ కేజె రెడ్డి**



**పాలమూరు సూర్య న్యూస్ :** ఎస్వీఎస్ ఆసుపత్రిలో గుండె వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆ సంస్థ ఎమ్.డి కేజే రెడ్డి అన్నారు. గురువారం ఎస్వీఎస్ సెమినార్ హాల్లో కార్డియో తోరాసిక్ సర్జన్ అవిన్స్ అనార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జోషితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ నెల నుండి గుండె సంబంధిత వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. నలుగురికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేశామని, వారంతా ఆరోగ్యంగా ఉన్నారని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సైతం గుండె సంబంధిత శాస్త్ర చికిత్సలు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలలో వందలాదిమంది గుండె సంబంధిత సమస్యల తో హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్తు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ నుండి గుండె సంబంధిత చికిత్సలు అందించేందుకు నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచామని ఈ అవకాశాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్ కోర్సుతో ఉద్యోగావకాశం-వీసీ జి ఎన్ శ్రీనివాస్




మహబూబ్ నగర్ పీయూ సూర్య న్యూస్ : గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం అకాడమిక్ ఆడిటోరియంలో పాలమూరు విశ్వవిద్యాలయం కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ,ఎకానామిక్స్ విభాగం ఆధ్వర్యంలో, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా %-% హైదరాబాద్ చాప్టర్ సహకారంతో "కంపెనీ సెక్రటరీ వృత్తి అవకాశాలు మరియు భావితర దృక్పథం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ హాజరై ప్రసంగింవారు. ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ ప్రస్తుత కార్పొరేట్ రంగంలో కంపెనీ సెక్రటరీ వంటి ప్రొఫెషనల్ కోర్సులకు భారీ స్థాయి డిమాండ్ ఉందని తెలిపారు. విద్యార్థులు తరగతి గదులు మాత్రమే కాకుండా, ప్రొఫెషనల్ కోర్సులపై అవగాహన పెంచుకొని కెరీర్ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయా విభాగాల అధ్యాపకులను ఆయన అభినందించారు. రిజిస్ట్రార్ ప్రొ. పి. రమేష్ బాబు మాట్లాడుతూ, భారత్‌లో కార్పొరేట్ గవర్నెన్స్, చట్టపరమైన అనుసరణ ప్రమాణాలు పెరుగుతున్న నేపథ్యంలో, కంపెనీ సెక్రటరీస్‌కు డిమాండ్ వేగంగా పెరుగుతోందని తెలిపారు. కోర్సు ప్రైవేట్ సంస్థలు, పబ్లిక్ రంగ సంస్థలు, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ మరియు స్వతంత్ర ప్రాక్టీస్ రంగాల్లో అద్భుతమైన ఉద్యోగావకాశాలు కలిగిస్తుందని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రధాన వక్తలుగా పాల్గొన్న ఐ సి ఎస్ ఐ హైదరాబాద్ చాప్టర్‌కు చెందిన సీఎస్ నవీన్ శేఖర్ ,కంపెనీ సెక్రటరీ వృత్తి సంస్థలో చట్టపరమైన అనుసరణ, కార్పొరేట్ గవర్నెన్స్ మరియు నైతిక వ్యాపార విధానాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. సీఎస్ కోర్సు దశలు, అవసరమైన నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు మరియు వృత్తి ఎదుగుదల గురించి విద్యార్థులకు విపులంగా తెలియజేశారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారితో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధు సుధన్ రెడ్డి, కన్వీనర్లు డా. ఎం. అనూరాధ రెడ్డి, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి, డా. రాజ్ కుమార్, అధ్యాపకులు రంగప్ప, సురేష్, డా.వెంకటేష్, డా.అర్జున్ కుమార్, డా.అరుందతి రెడ్డి, డా. జావేద్ ఖాన్, డా.రాఘవేంద్ర మరియు పీజీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10న పీ యూ లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ కు ఒరియంటేషన్ కార్యక్రమం

**- వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్**



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఎన్ ఎస్ ఎస్ సెల్ మరియు బియాండ్ యువర్ మైండ్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో ఈనెల 10న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు ఛాలెంజ్స్ ఫేసింగ్ బై ఉమెన్ అండ్ యూత్ అనే అంశంపై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఉంటుందని ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు సంబంధించి వీసీ ఛాంబర్ లో రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు మరియు ఇతర అధికారులతో కలిసి బ్రోచర్ ను ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ మహిళలు మరియు యువత ఎదుర్కొనే సమస్యలపై ప్రసంగించడానికి ముఖ్య వక్త గా ప్రొఫెసర్ సరోజ గుళ్ళపల్లి ,ఫౌండర్ బి వై ఎం మెలబోర్న్, ఆస్ట్రేలియా వారు వస్తున్నారని, ఈ అవకాశాన్ని వాలంటీర్స్ ఉపయోగించుకోవాలని అన్నారు.కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కన్వీనర్ డా ప్రవీణ ,చైర్మన్స్ డా మధుసూదన్ రెడ్డి ,డా రవికాంత్ ,ప్రోగ్రాం అధికారులు డా ఎస్ రవికుమార్, డా వెంకట రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ఊట్కూర్ సర్పంచ్‌గా రోషినమ్మ గెలిస్తే గ్రామాభివృద్ధికి రూ. 35 లక్షల విరాళం - బీఎస్పీ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం విడుదల చేసిన ప్రకటనలో, పార్టీ బలపరిచిన అభ్యర్థి కొక్కు రోషినమ్మ ఊట్కూర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన పక్షంలో గ్రామ అభివృద్ధికి అక్షరాల రూ.35 లక్షల విరాళాన్ని అందజేస్తామని బీఎస్పీ ఊట్కూర్ మండల్ ఇన్‌చార్జ్ కొక్కు గౌతమ్ తెలిపారు. గ్రామాభివృద్ధి పట్ల పార్టీ కట్టుబాటును తెలియజేస్తూ, ఈ నిధులు గ్రామ పెద్దల చేతుల మీదుగా అధికారికంగా అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలో బీఎస్పీ అభ్యర్థుల విజయ సాధనకు పార్టీ క్యాడర్ తో కలిసి కట్టుగా పనిచేస్తామని కొక్కు గౌతమ్ అన్నారు.

## దేవరకద్ర లో ఘనంగా ఆంజనేయ స్వామి రథోత్సవం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు సందర్భంగా గురువారం నాడు తెల్లవారుజామున భక్తులు ఆంజనేయస్వామి రతాన్ని. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారిని రథోత్సవం పైన అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా దేవరకద్ర గ్రామం మారు మ్రోగే విధంగా. రథోత్సవ వేడుకలను ఘనంగా కొనసాగించారు. గ్రామంలోని పూర వీధుల గుండా రథోత్సవాన్ని లాగుతూ . జై శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం అంటూ నినాదాలు చేస్తూ. డప్పు మేళలతో. బాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు కొనసాగించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు అర్చకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని గుడేబల్లూర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా వాకిటి లక్ష్మీ నారాయణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరు తమను ఆదరించి విలువైన ఓటు వేసి మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని ఆమె కోరారు.

## పౌర్ణమి సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పాతపేట ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం పురస్కరించుకుని పౌర్ణమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఘనంగా ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పలువురు అయ్యప్ప భక్తులు ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ముద్దం రాము, రెడెనోల రమేష్, జన్ను, బలరాం తో పాటు పలువురు కన్య స్వాములు (చిన్న వయసు భక్తులు) పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రత్యేక పర్వదినాల్లో ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఘనంగా పడమటి అంజన్న రథోత్సవం..

**- లక్షలాదిగా తరలివచ్చిన భక్తజన సంద్రం..**

**- దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం..**





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి రథోత్సవం అట్టహాసంగా జరిగింది. గురువారం సాయంత్రం 6 గంటలకు రథోత్సవాన్ని తిలకించేందుకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలు కట్టారు. దీంతో దర్శనానికి కనీసం గంట నుంచి రెండు గంటల వరకు సమయం పట్టింది. ఇటు ఆలయ కోనేరును పునర్ వైభవానికి తీసుకువచ్చి భక్తులకు మంత్రి శ్రీహరి అందుబాటులో ఉంచడంతో, అందరూ కోనేరులో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం తరలివచ్చిన భక్తులు స్వామివారికి జ్యోతులు మోసి, మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎటు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి కమిషనర్ శ్రీరాములు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏడాది మాదిరిగానే మంత్రి వాకిటి శ్రీహరి తెల్లవారుజామునే స్వామి వారికి తలనీలాలు సమర్పించి, కోనేరులో స్థానమాచరించి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో పాటు, బిజెపి నాయకులు బి కొండయ్య, మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, నరసింహ గౌడ్ రాజుల ఆశి రెడ్డి శ్రీనివాస్ గుప్తా కట్టా సురేష్ గుప్తా, ఇతర నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చుట్టూ పరిసరాల్లో భక్తులు వంటలు చేసుకునేందుకు నీటి సౌకర్యంతో పాటు, మరుగుదొడ్లు ఇతరాన్ని సౌకర్యాలను కల్పించారు. పోలీసులు సైతం 24 గంటల పాటు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. అత్యవసర సమయాల్లో వైద్య సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచారు. మున్సిపాలిటీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ జాతర మైదానాన్ని పూర్తిగా భక్తులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రథోత్సవం ప్రశాంతంగా జరగడంతో ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి, ఈవో కవిత సహకరించిన సిబ్బందికి, అలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం జరిగే పాల ఉట్లతో బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలు పూర్తయినట్లు అవుతుందని తెలిపారు.

# ఘనంగా ఘంటసాల 103వ జయంతి



**పాలమూరు సూర్య న్యూస్:** ఎన్నో చలనచిత్రాలకు స్వీయ సంగీతాన్ని అందించిన అమర గాయకులు సంగీత ప్రదాత కీర్తిశేషులు పద్మశ్రీ గంటసాల వెంకటేశ్వరరావు 13వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఘంటసాల సంగీత కళాశాల పాలమూరు ముఖ్య సలహాదారులు కే రాములు, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, కోశాధికారి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోనే కాక ప్రపంచ దేశంలో మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అభిమానులు ఉన్నారని, ఆయన స్వరంలో జాలువారిన సాంఘిక జానపద భక్తి రసాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు. అంతటి గొప్ప సంగీతాన్ని అందించిన ఘంటసాల తెలుగువాడిగా పుట్టడం గొప్ప గర్వకారణం అన్నారు.జీవిత చరమాంకంలో సైతం ఆయన ఆలపించిన భగవద్గీత వచనాలు,శ్లోకాలు భవిష్యత్ తరాలకు తరగని జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో కే. రామ కల, రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్సై కే లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ అంజయ్య,శివరాజ్, ఆనందు , పెద్ద గొల్ల సుభాష్ కుమ్మరి నాగరాజు హమాలి రాజు మేస్త్రి శ్రీను పెద్దగొల్ల శ్రీను నరసింహ ఆర్ఎంపీ శేఖర్ పాల్గొన్నారు.

# పోటా పోటీగా నామినేషన్లు దాఖాలు

**- లింగాల, సూరాపూర్ కేంద్రాల వద్ద రాత్రి వరకు సాగిన స్వీకరణ ప్రక్రియ**



**లింగాల, సూర్య న్యూస్:** వివిధ పార్టీలకు చెందిన నాయకులు గురువారం బల ప్రదర్శనతో మండలంలో నామినేషన్ స్వీకరించడానికి ఏర్పాటు చేసిన 8 క్లస్టర్ కేంద్రాలకు తరలివచ్చి పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. లింగాల సెంటర్ వద్ద ఎక్కడ చూసిన జనంతో కిటకిటలాడింది. గురువారం రెండో రోజు సర్పంచ్ కు, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. లింగాల, సూరాపూర్ క్లస్టర్ కేంద్రాల వద్ద సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ దాఖలు చేయడానికి వేచిఉన్నా వారినుండి నామినేషన్ స్వీకరణ రాత్రి వరకు సాగడంతో రెండో రోజు మండలంలో ఎన్ని నామినేషన్ లు వివరాలు వెల్లడి చేయలేదు. అభ్యర్థులు ఆలస్యంగా క్లస్టర్ కేంద్రాలకు సాయంత్రం రావడంతో నిబంధనల ప్రకారం సాయంత్రం 5 లోపు క్లస్టర్ కేంద్రం వద్ద ఉన్న అభ్యర్థులను గుర్తించి వారినుండి నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి చేయడానికి చాలా సమయం పట్టిందని అధికారులు వెల్లడించారు.ఎంపీడీఓ చంద్రశేఖర్, తాసిల్దార్ వెంకటేష్, ఎస్సై వెంకటేష్ గౌడ్ క్లస్టర్ కేంద్రాలను సందర్శించి వివరాలను సేకరించారు. ఎన్నడూ లేని విధంగా సర్పంచ్ ల ఎన్నికకు ఈ సారి వివిధ పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ తమ అభ్యర్థులను గెలిపించేందుకు ఎవరి పంథా లో వారు ఎత్తులు పై ఎత్తులు వెసుకుంటున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేతలిఎస్సై జయన్న



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో మధ్యాహ్నం అందాజా 2 గంటల ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై జయన్న తెలిపారు.గుంటి పల్లి గుజ్జుల బుచ్చన్న ,తండ్రి కురుమన్న ,వయస్సు 50 సంవత్సరాలు ,కులం బోయ,సొంత గ్రామం కర్నే ,మదనాపురం మండలం అను ఇతను గ్రామంలో ఆంజనేయస్వామి గుడి పక్కన నివాస గుడిసెలో టీ హోటల్ పెట్టుకొని అమ్ముకుంటుండగా ,హోటల్లో గిరాకీ తక్కువ ఉన్నందున ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్మితే డబ్బులు బాగా వస్తాయని, అప్పుడప్పుడు ఆత్మకూరు వైన్ షాప్ లో నుండి మద్యం తెచ్చి హోటల్ లో పెట్టి ప్రజలకు ఎక్కువ రేటుకు మద్యం అమ్మే వాడని ,ఆ విధంగా గురువారం అక్రమ మద్యం తరలిస్తుండగా గాంధీ చౌరస్తాలో ఉండగా పోలీసులు వచ్చి మద్యం బాటిల్ లను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అతను కిరాణ సామాను తీసుకొని పోవు సంచిలో ఏంసి డ్యూయల్ 5 బాటిల్లు, ఇంపీరియల్ బ్లూ 10 బాటిల్లు ,ఆఫీసర్ ఛాయిస్ కలవు. మొత్తం 20 బాటిల్స్, వీటి మద్యం మొత్తం విలువ 3,150 కలదు .మొత్తం మద్యం సీసాలను ఆత్మకూరు పోలీసు వారు ఎఫ్ ఎస్ ఎల్ కు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 డిసెంబర్2025

## అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభం. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన అండర్ డ్రైనేజీ పనులను గురువారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు చెన్నకేశవులు, గణేష్, సంతు యాదవ్, నరేందర్, తదితరులు ఉన్నారు.

## నామినేషన్లలోనూ ప్రత్యర్థులపై గురి

**లింగాల,సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతున్న మండలం లో పరోక్షంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది.గురువారం నామినేషన్లను అనుకున్న విధంగా ఊపందుకోలేదు. పోటీ చేసేందుకు నిలబడే అభ్యర్థులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుండటం తో ప్రత్యర్థి నామినేషన్ వేసిన తరువాతనే నామినేషన్ వేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించు కోవడంతో మండలంలోని వివిధ గ్రామాలలో స్తబ్దత నెలకొంది. ముందుగా డమ్మీ అభ్యర్థులచే నామినేషన్లను వేయించి ఆ తరువాతనే ఆయా పార్టీలు నిర్ణయించిన అభ్యర్థులచే నామినేషన్లు దాఖలు చేయించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రత్యర్థి ఎవ్వరనేది వెల్లడైన తరువాతనే తమ పార్టీ అభ్యర్థి పేరును వెల్లడించాలని ఇరు పార్టీల నాయకులు భావిస్తుండటంతో అధికారికంగా పేర్లు వెల్లడికావడం లేదు. నామినేషన్ల స్వీకరణ నేటి తో (డిసెంబర్ 5) ముగియనుండడంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## డీసీసీ అధ్యక్షుడి ప్రమాణాస్వీకారంలో పార్టీ అనుబంధ విభాగాల కార్యకర్తలు పాల్గొనాలి

### - కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** నేడు శుక్రవారం జరిగే నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి కాంగ్రెస్ పార్టీ ఎస్పీసెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా యువజన అధ్యక్షులు అవేజ్ అహ్మద్. మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి. ఫయాజ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్ కోరారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంజీవ్ ముదిరాజ్ ఇంటి నుంచి భారీస్థాయిలో ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని, అనంతరం కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుబంధ విభాగాల శ్రేణులు పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో పార్టీ ఎస్టీసెల్ నాయకుడు కిషన్ నాయక్, నాయకులు ఆక్బర్ వెంకటేశ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రా ల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏ.వో. శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి అదనపు కమిషనర్ మంద మకరందు, పంచాయతీ రాజ్ కమిషనర్ సృజన, కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల ఎన్నికల అదికారులు, కలెక్టర్‌లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీలతో స్థానిక మొదటి విడత గ్రామపంచాయ ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, ఏకగ్రీవ స్థానాల వివరాలు, పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి విడతలో జరిగే 6 మండలాల పరిధిలోని 151 సర్పంచ్ ఎన్నికలకు గాను 14 సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, అందులో 10 ఉప సర్పంచ్ల ఎన్నిక ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగిందని మరో నాలుగు ఉపసర్పంచ్ స్థానాలు పెండింగ్లో ఉన్నాయని, 1326 వార్డు స్థానాలకు గాను 208 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు.

## పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

- కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి
- ఢిల్లీ నుంచి ఎంపిక చేసిన జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్






**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపిక చేయబడిన జిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యీకరణ %ట% పంటల తీవ్రత పెరుగుదల,స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేసే అంశాలకు సంబంధించి ఆయా జిల్లాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేస్ చతుర్వేది ఆదేశించారు. దేశంలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద 100 జిల్లాలు ఎంపిక కాగా ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం ఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీలో ఆయన మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఆయా జిల్లాలలో నిర్దేశించిన సూచికల ప్రకారం అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి ఈ నెల 6 వ తేదీ వరకు పంపించాలని సూచించారు. ఈ వీసీలో నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పంటల మార్పిడి కింద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ప్రతిపాదనలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొక్క జొన్న పంటల సాగుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, వీటితో పాటు మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షల తో ఎక్వా పార్క్ ఏర్పాటు కు ప్రణాళిక ను తయారు చేసినట్లు వివరించారు. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధి కి కూడా తగిన ప్రణాళిక ను సిద్ధం చేసి పథకంలో పేర్కొన్న మార్గదర్శకాలను పాటిస్తూ ఆయా సూచికల ప్రకారం సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు ఏ జీ ఎం షణ్ముఖ చారి, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కృష్ణవేణినీ సన్మానించిన ఎంపీడీవో, ఎంఈఓ



**కోయిలకొండ సూర్య న్యూస్ :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని పటాన్చెరులో నిర్వహించిన 54వ రాష్ట్రస్థాయి జూనియర్స్ కోకో బాలికలు విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోయిలకొండలో చదువుతున్న కృష్ణవేణి ఖో ఖో విభాగంలోని వెండి పతకం సాధించిన క్రీడాకారిణినీ ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ ,ఎంఈఓ వెంకటాజి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడలలో ప్రతిభ చూపినప్పుడే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం విద్యార్థి కృష్ణవేణినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మొగులాల్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757